పోలీసులు ప్రణాళికతో పని చేయాలి : ఎస్పీ

సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 30: సిబ్బంది ఒత్తిడి లేకుండా పని చేస్తూ పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రణాళికతో పని చేయాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ పోలీసు అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు విధుల నిర్వహణలో ఒత్తిడి లేకుండా అప్రమత్తంగా పని చేయాలన్నారు. కేసులు పెండింగ్ లేకుండా చూడాలని మెరుగైన దర్యాప్తు చేసి, ఫిర్యాదులపై త్వరగా స్పందించాలన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ నేరాల నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా కార్డన్ సెర్చ్‌లు, పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలన్నారు. సైబర్ మోసాల బారిన పడకుండా చూడాలని, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రణాళికతో ఒత్తిడి అధిగమించడానికి కొంత సమయం యోగా, మెడిటేషన్ చేయాలన్నారు. అనంతరం పోలీసు వాహనాలను పరిశీలించారు. 2కెరన్‌లో ప్రతిభ చూపిన యువకులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

దీపావళి శుభాకాంక్షలు

జిల్లా పోలీసుశాఖ తరపున ప్రజలందరికి ఎస్పీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలసి,మెలసి ఉత్సవాలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలను గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ నాగేశ్వర్‌రావు, జనార్దన్ రెడ్డి, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, డీసీఆర్‌బి డీఎస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస్‌రావు, ఎఆర్ డీఎస్పీ నరసింహచారి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నాగేందర్ నాయక్

చివ్వెంల అక్టోబర్ 30 : రోడ్డు ప్రమాధంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జాతీయ రహదారి-65పై గుంజలూరు శివారులో జరిగింది. ఎస్సై కనకరత్నం తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు (ఎస్) మండలం రాంకోటి తండాకు చెందిన ధరావత్ నాగేందర్ నాయక్ (45) హోటల్‌లో పని చేస్తుంటాడు. సోంత పని నిమిత్తం కోదాడకు తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గ మధ్యలో గుంజలూరు శివారులో సూర్యాపేట నుంచి కోదాడ వైపు వెళుతున్న కారు వేగంగా ద్విచక్రవాహనాన్ని ఢీకోట్టడంతో తలకు ,పలు చోట్ల బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతిడి భార్య విజయ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. నాగేందర్ నాయక్ భార్య కొడకు, కూతురు ఉన్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

వైభవంగా శివపార్వతుల మాసకల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మేళ్లచెర్వు, అక్టోబర్ 30: స్వయంభు శంభు లింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మాసశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ప్రత్యేక వేదిక పైకి చేర్చి ఎదుర్కోళ్లు, యజ్ఞోపవీతధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలను అర్చకులు కొంకపాక విష్ణువర్దన్ శర్మ, ధనుంజయశర్మ శాస్త్రోక్తంగా జరిపించారు. నీరాజన మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కొండారెడ్డి, రెనోవేషన్ కమిటీ చైర్మన్ శంభిరెడ్డి, సభ్యులు నరసింహారావు, సిబ్బంది కొండారెడ్డి, నర్సింహారెడ్డి, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై పోలీసు కళాజాత

అనంతారంలో పోలీసు కళాజాత

పెన్‌పహాడ్, అక్టోబర్ 30 : సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై మండలంలోని అనంతారంలో బుధవారం సామాజిక అంశాలపై కళాబృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్య వివాహాలు, సీసీ కెమెరాలు, గుట్కా, గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మూఢ నమ్మకాలపై మేజిక్ షో, ముసలి తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్స్ నాటిక, 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రాములు, మురళీదర్‌రెడ్డి, శ్రీనివాస్, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపియ్య, గురులింగం, కృష్ణ పాల్గొన్నారు.

వ్యక్తిగత విభేదాలతోనే సందీప్ పై దాడి : ఎస్సై

పాలకవీడు, అక్టోబర్ 30 : పాలకవీడు మండలం జాన్‌పహాడ్ గ్రామంలో నేరేడుచర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెచ్చ సందీప్‌పై జరిగిన దాడి వ్యక్తిగత విభేదాల కారణంగా జరిగిందేనని ఎస్ఐ లక్ష్మీనర్సయ్య తెలిపారు. బుధవారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ గ్రామంలోని ఆధిపత్యం పోరుతోనే సందీప్‌పై ఫణీందర్, జహంగీర్‌లు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారన్నారు. ఉబ్బెల్లి సందీప్, బాణవత్ సైదులు, సలాం, షేక్ సైదులు సహకరించినట్లు తెలిసిందన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని నిందుతులను కూడా వెంటనే పట్టుకోన్నుట్లు తెలిపారు. తప్పుడు వార్తలు, పుకార్లు నమ్మవద్దని సూచించారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

కాంగ్రెస్ హామీల అమలులో విఫలం : బీఆర్ఎస్

నూతనకల్ ,అక్టోబర్ 30 : కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలులో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. బుదవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి, ఏడాదైన వాటి అమలులో విఫలమైందన్నారు. హామీల అమలు ప్రస్తావించకుండా పేదలను మోసం చేస్తుందన్నారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి, ఫించన్ల పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యమకారులకు ఇంటి స్థలం, హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సమావేశంలో చూడి లింగారెడి, బత్తుల సాయిల్ గౌడ్, లింగరాజు, బత్తుల విద్యాసాగర్, మొగుళ్ల వెంకన్న, వీరుయాదవ్, బత్తుల విజయ్, రేసు వెంకటేశ్వర్లు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ RC కార్డ్ పోయినది

నూనవత్ రాము, S/o. బిక్యా నాకు సంబందించిన ఆటో ఒరిజినల్ RC కార్డు నూనవత్ తండ నుండి దామరచర్లకు ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు సంప్రదించగలరు.
సంప్ర॥9666120225

పేరు మార్పు

నేను యెనగంధుల రాజు (పాతపేరు) H.No. 9-19, పోచమ్మ వాడ, ఆలేరు, యాదాద్రి భువనగిరి, తెలంగాణ, 508101, లో నివసిస్తున్నాను. ఇక్కడ నేను నా పేరు మరియు పుట్టిన తేదీని యలగంధుల రాజు (కొత్తపేరు) గా మార్చుకున్నానని మరియు ఆధార్ కార్డు ప్రకారం DOB 04/11/1975 అని ప్రకటిస్తున్నాను.

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు కలత చెందకుండా మీరు "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | కోదాడ : 9182777030 | మిర్యాలగూడ : 9182777059

బీఆర్ఎస్ పోరుతోనే విద్యుత్‌చార్జీల పెంపు నిలిపివేత

● మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్


సంబురాల్లో పాల్గొన్న బడుగుల, పార్టీ శ్రేణులు,

హుజుర్‌నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు

కోదాడ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద..

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 30 : విద్యుత్‌చార్జీలను పెంచాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిపాదనలను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అడ్డుకట్ట వేసి వారి ప్రయత్నాలను భగ్నం చేశారని మాజీ ఎంపీ, సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. విద్యుత్ చార్జీలు పెరగకుండా బీఆర్ఎస్ అడ్డుకట్ట వేయడంతో బుధవారం సూర్యాపేటలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా లింగయ్యయాదవ్ మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ రెగ్యూలటరీ కమీషన్ ముందు తమ వాదనలను వినిపించి చార్జీలు పెంచకుండా తద్వారా పేద ప్రజలపై బారం పడకుండా చూడడంతో బీఆర్ఎస్ పోరాటం చేసి, విజయం సాధించిందన్నారు. విద్యుత్ పోరులో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి పలువురు నాయకులకు బడుగుల ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్‌ప్రతి నిత్యం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, బూర బాలసైదులు తదితరులున్నారు.

అర్వపల్లిలో సంబరాల్లో పార్టీ శ్రేణులు

మఠంపల్లి: బీఆర్ఎస్ పోరాటాలతోనే కాంగ్రెస్ విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకొన్నదని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం విద్యుత్ చార్జీలు ప్రజలపై భారం పడకుండా అడ్డుకున్నందుకుగానూ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడారు. ఎన్నికల హామీల భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ, ఆరు గ్యారెంటీ అమలు చేయలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వా న్ని ప్రశ్నిస్తున్న ప్రతీ ఒక్కరిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌ని అన్నిరంగాల్లో అగ్రస్థానంలో ఉంచితే, పది నెలల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి అట్టడుగు స్థాయికి తీసుకొచ్చిందన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ....

అధికారంలో ఉన్నా,లేకపోయినా కార్యకర్తలను, నాయకులను ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి నరసింహారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు పోతబత్తిని శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో శ్రీనివాస్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, జడ్పీటీసీ మాజీ సభ్యుడు జగన్‌నాయక్, కొప్పుల సైదిరెడ్డి, నాయకులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, కేఎల్ఎన్ రెడ్డి, కోలాహలం కృష్ణంరాజు, వేముల రంగాచారి, వెంకటరెడ్డి, కోటానాయక్, రామచంద్రయ్య, జక్కుల నాగేశ్వరరావు, కొండేటి సుధాకర్‌రెడ్డి, సాముల పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోదాడ టౌన్: ఎన్నికల్లో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలపై భారాన్ని మోపితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని కోదాడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ నయీమ్ అన్నారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ పిలుపు, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షుడులా భూపాల్‌రెడ్డి, చింతల నాగేశ్వరరావు, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, షేక్ అలీమ్, దొంగరి శ్రీను, చలిగంటి వెంకట్, బొజ్జా గోపి, షేక్ అబ్బు, షేక్ అరీఫ్, శ్రీను, పాల్గొన్నారు.

అర్వపల్లి : బీఆర్ఎస్ పోరాటంతోనే ప్రజలకు కరెంటు చార్జీల పెంపు ముప్పు తప్పిందని మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దశరథ, రామారావు, మిర్యాల వెంకన్న, లింగస్వామి ఉన్నారు.

దీపావళితో కొత్త వెలుగులు : కలెక్టర్

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

సూర్యాపేట, అక్టోబర్ 30 : దీపావళి చీకట్లను తొలగించి మీ జీవితంలో కొత్త ఆశలు నింపి సంతోషాలు, శ్రేయస్సును అందించాలని కోరుతూ కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సూర్యాపేట జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ రోజున టపాకులు కాల్చేటప్పుడు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఎక్కువ శబ్దాలు చేసే పటాకులు కాల్చవద్దని అందరూ పండుగను జాగ్రత్తగా జరుపుకోవాలన్నారు.

దొడ్డు ధాన్యానికి బోనస్ ఇవ్వాలి : బీఆర్ఎస్

వెంపటిలో ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి, అక్టోబర్ 30: ప్రభుత్వం ఎన్నికల హామీల్లో రైతులు పండించిన దొడ్డు ధాన్యానికి కూడా రూ.500ల బోనస్ ఇవ్వాలని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలపరిధిలోని వెంపటి గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి నిరసన తెలిపి మాట్లాడారు. దొడ్డు ధాన్యానికి, సన్న ధాన్యానికి వేరు వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన రైతులు ధాన్యం అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని, అన్ని ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు ధాన్యం కొనే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తునికి సాయిలు, తూమ్ భిక్షం, చిర్ర శ్రీనివాస్, తునికి లక్ష్మమ్మ, గాజుల లాలయ్య, తునికి రాములు, మహేష్, రైతులు పాల్గొన్నారు.

'వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి '

కోదాడటౌన్, అక్టోబరు 30 : విశ్రాంత ఉద్యోగుల సమస్యలకు దూరంగా ఉంటూ వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు రావ్లేళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో విశ్రాంత ఉద్యోగుల పుట్టిన రోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బొల్లు రాంబాబు, అమృతరెడ్డి, రఘువరప్రసాద్, విద్యాసాగర్, జగన్మోహన్ రావు తదితరులు ఉన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

చివ్వెంల అక్టోబర్ 30 : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సహకార సంఘం మండల అధక్షుడు చింతకాయల సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఐలాపురం నాగులమ్మ చెరువులో ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలను అందించారు.

కార్యక్రమంలో మహేష్, నాగయ్య, భద్రయ్య, అయోద్య, కృష్ణ, సైదులు, రాము, సురేష్ పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలు, పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు

మేళ్లచెర్వు, అక్టోబర్ 30: కల్తీ విత్తనాలు, పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి జాటోత్ పద్మ హెచ్చరించారు. బుధవారం మేళ్లచెర్వులోని ఎరువుల దుకాణాలలో ఆమె తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. డీలర్లు కృత్రిమ కొరత సృష్టించకుండా స్టాక్ వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నూతనకల్, అక్టోబర్ 30 : విద్యారంగా సమస్యలు, పెండింగ్ ఉపకార వేతనాలు ఫీజు రీయింబర్స్‌మెంట్, బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకపోవడం దారుణమన్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు భవానిశంకర్, వేణుగోపాల్, రాజు, సందీప్,అభిలాష్ తదితరులున్నారు.

జంతుశాస్త్రం బోధనకు దరఖాస్తులు స్వీకరణ

గరిడేపల్లి, అక్టోబర్ 30 : గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాలలో పీజీటీ జంతుశాస్త్రం బోధించడానికి అర్హులైన అధ్యాపకుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా జంపాల ప్రసన్నకుమారి తెలిపారు. అభ్యర్థులు ఎంఎస్సీ జంతుశాస్త్రం, బీఈడి పూర్తి చేసి ఉండాలని అర్హత కలిగిన అధ్యాపకులు నవంబర్ 16వ తేదీ వరకు ధ్రువీకరణ పత్రాలతో డెమోకు హాజరుకావలన్నారు.

బేతవోలు సబ్ స్టేషన్‌లో లోవోల్టేజి సమస్య ఉండదు

చిలుకూరు, అక్టోబరు 30: బేతవోలు సబ్‌స్టేషన్ పరిధిలో లోవోల్టేజి సమస్య లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని హుజూర్‌నగర్ ట్రాన్స్‌కో డీఈ వెంకటకృష్ణయ్య అన్నారు. బుధవారం బేతవోలు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 5 ఎమ్‌వీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చి, 8 ఎమ్‌వీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను డీఈ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వెంకన్న, ఏఈ శ్రీనివాసరావు, అధికారులు, జ్యోతికుమార్, ఇందిర, పార్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న డీఈ వెంకటకృష్ణయ్య

బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్

బాధ్యతలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట, అక్టోబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వం అదనపు కలెక్టర్లను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా పని చేస్తున్న బీ.ఎస్.లత జగిత్యాల జిల్లాకు బదిలీ కాగా, ఆమె స్థానంలో అదనపు కలెక్టర్‌గా వచ్చిన పి.రాంబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అదనపు కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన పి.రాంబాబుకు జడ్పీ సీఈఓ వి.అప్పారావు, డీపీఓ నారాయణరెడ్డి, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్‌రెడ్డితో పాటు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు.

నాణ్యమైన ధాన్యంతో మద్దతు ధర పొందాలి


వెంపటిలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ డైరెక్టర్

తుంగతుర్తి, అక్టోబర్ 30: నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు సూచించారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వహకులకు సూచించారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఏ-గ్రేడ్ రూ.2,320, బి-గ్రేడ్ రూ.2,300ల ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మసత్యనారాయణ గౌడ్, సీసీ గడ్డం యాదగిరి, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జు యాకయ్య, సగ్గం నర్సయ్య, నర్సింహారెడ్డి, వెంకన్న, సాయిలు, శంకర్, లక్ష్మమ్మ, మహేష్, భిక్షం, రమేష్, అంజయ్య, నాగయ్య, మహిళసంఘం సభ్యులు పాల్గొన్నారు.

సందీప్‌పై దాడి చేసిన దుండగుల అరెస్ట్ : సీఐ

వివరాలు వెల్లడిస్తున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్, అక్టోబర్ 30: జర్నలిస్టు సందీప్ పైన దాడిన దుండగులను హుజూర్ నగర్ పోలీసులు బుధవారం రిమాండ్ కు తరలించారు. కేసు వివరాలను సీఐ చరమందరాజు విలేకరులు వెల్లడించారు. జాన్‌పహాడ్ గ్రామానికి చెందిన షేక్ జహంగీర్ బాబా (27) కొంతకాలంగా సూర్యాపేట పట్టణంలో తాళ్లగడ్డ కాలనీలో భార్య పిల్లలతో ఉంటున్నాడు. వెచ్చ సందీప్, కొన్నేళ్లుగా సందీప్ దర్గా వద్ద ఇల్లు అద్దెకు తీసుకోని 6టీవి రిపోర్ట్‌గా పనిచేస్తున్నాడు. జహంగీర్ సందీప్ కుటుంబాల మధ్య స్నేహ సంబంధాలు ఉన్నాయి. ఇటీవల సందీప్, జహంగీర్ ఇద్దరు స్నేహితులయ్యారు. పలు వివాదాల నేపథ్యంలో జహంగీర్‌కు సందీప్‌పై కక్ష పెంచుకోని.. సందీప్ ను ఎలాగైనా చంపాలని ఈనెల 27న తనకు తెలిసిన దేవుడమ్మ గుండ్లపాడులో కందూరు చేస్తుండగా జహంగీరు తన స్నేహితుడైన ఫణి కారులో రాగా, జహంగీర్ కత్తి తీసుకోని సందీప్ ను విచక్షణ రహితంగా నరికాడు. సందీప్ కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావడంతో నిందితులు పారిపోయారు. బుధవారం శివారులో దాచిన కారుకోసం వచ్చిన జహంగీర్, ఫణి ఇద్దరు రాగా కేసులో ఉన్న ఉబ్బవల్లి సందీప్ ,షేక్ సైదులు, బాణోత్ సైదులు, షేక్ సలాం ముద్దీన్‌లను పట్టు కొనట్లు సీఐ తెలిపారు.

చివ్వెంల ఎస్సైగా మహేశ్వర్

చివ్వెంల అక్టోబర్ 30: చివ్వెంల ఎస్సైగా మహేశ్వర్ బధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న వెంకటరెడ్డి సూర్యాపేట టౌన్ కు బదిలీపై వెళ్ళారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై మహేశ్వర్‌కు ఎస్సై కనరత్నం, ఏ ఎస్సైలు సిబ్బంది పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

కుటుంబ సర్వే సమగ్రంగా చేపట్టాలి

వచ్చే నెల 6నుంచి 18 వరకు సర్వే

మోతెలో మాట్లాడుతున్న తాసీల్దార్

నడిగూడెంలో డీఎఫ్ఓ సతీష్,

చిలుకూరు శిక్షణలో అధికారులు

మోతె, అక్టోబరు 30: సమగ్ర కుటుంబ ఆర్థిక సర్వే సమగ్రంగా నిర్వహించాలని తాసీల్దార్ సంఘమిత్ర అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నవంబర్ 6 నుంచి 18 వరకు నిర్వహించే సర్వే కొరకు ఎన్యూమారేటర్లకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో చేయాల్సిన